
యం.ఐ.కిషన్



"మాష్టారుఏంచేస్తున్నారు?" అంటూ గది లోకి ప్రవేశించిన సాహిత్య విష్ణుమూర్తి ఏదో వ్రాసుకుంటూ వుండటం చూసి చటుక్కున నాలుక కరుచుకుని వెనుదిరగ బోయింది. కానీ... "పర్వాలేదులే రా సాహిత్యా!" అన్న విష్ణుమూర్తి కంఠం ఆమె ప్రయత్నాన్ని అంతలోనే విరమింప చేసింది.

"సారీ మాస్టారూ; మిమ్మల్ని డిస్టర్బ్ చేశాను."

"నెవర్ మైండ్... రా.. అలా కూర్చో" చేతిలోని కలాన్ని ప్రక్కన పెట్టి ఎదురుగా వున్న కుర్చీని చూపించాడు విష్ణుమూర్తి.

"మీరేదో రాసు కుంటున్నట్టుంది. మీ పని కానివ్వండి. నేను మళ్ళీ వస్తాన్లెండి..." పమిట చెంగును వేలికి చుట్టుకుంటూ సంకోచంగా చూసింది సాహిత్య.

"ఫర్వాలేదంటూన్నానా; రా... మూడ్ చెదిరి పోతుందేమో అనుకోవడానికి నేనేం కొత్త కథ రాయటం లేదులే; మొన్న రాసిన దాన్నే ఫెయిర్ చేస్తున్నాను."

వచ్చి కూర్చుంది సాహిత్య.

"మొన్న రాసిందంటే నిన్న నాకు చదివ్వినిపించారు చూడంటి "వెన్నెల కెరటాలు" — ఆ కథేనా?" విష్ణుమూర్తి ముందున్న కాగితాల దొంతర కేసి చూస్తూ అడిగింది.

"అవును — అదే!.... కానీ పేరూ ముగింపూ మార్చేశాను."

"ఏం — ఎందుకని?"

"ముగింపు వాస్తవానికి దూరంగా వున్నట్లనిపిస్తేనూ..."

సాహిత్య చిన్నగా నవ్వింది. ఫ్యాన్ గాలికి ముఖం మీద దోబూచులాడుతున్న ముంగురులను సరిజేసుకుంటూ, కొద్ది క్షణాల పాటు కళ్ళు మూసుకొంది.

"ఏమిటి ఏదో ఆలోచిస్తున్నావు?" ఆమె ముఖం లోకి కూతూహలంగా చూస్తు అడిగాడు విష్ణుమూర్తి.

మెల్లగా కళ్ళ విప్పి మరో మారు నవ్వింది సాహిత్య "మీరింత పిరికి వారేమా అని"

"ఏమిటీ? — నేను పిరికివాడినా?!" కళ్ళు విప్పార్చి చూశాడు విష్ణుమూర్తి.

కాకపోతే ఏమిటండీ? సంఘజీవిగా నిజ జీవితంలో సమాజం ఏర్పరచిన కట్టుబాట్లను మనిషి ఎలాగూ ఎదిరించలేక పోతున్నాడు. బూజు పట్టిన సనాతన సాంప్రదాయాలనూ, స్వార్థపరుల చేత నిర్దేశించబడిన సమాజపు కట్టుబాట్లనూ ఛేధించుకుని ప్రగతి పథంలో ముందడుగులు వెయ్యాలన్న ఆశా, ఆశయం వుండి కూడా అనేకమంది ఏ సమాజమైతే సంస్కరింపబడాలని వువ్విళ్ళూరుతున్నారో మళ్ళీ ఆ సమాజానికే భయపడి అందుకు సాహసించలేక పోతున్నారు. సహజమే. అంకురిత కార్యదీక్ష, అసామాన్యమైన ఆత్మస్థైర్యం నిరుపమానమైన గుండె నిబ్బరం వున్న ఏ కొద్ది మందో తప్ప సమాజాన్ని ఎదిరించటానికి సాహసించ లేరు. తమ లోని ఆశలు, ఆశయాలు కల్తీ లేనివే అయినా... తాము బ్రతికేది బ్రతకాల్సిందీ సమాజం లోనే అన్న స్పృహ అనేక మందిని నిస్పృహకు లోను గావిస్తూ వారిని చేత గాని వార్ని చేస్తూంది. ఇది అభిలష ణీయం కాక పోయినా క్షమించరాని నేరం కాదు. సాధారణంగా అలాంటి నిస్పృహకు లోనైన వారే — తమలో గనక రచనా శక్తి వుంటే తమ ఊహాభిలిషితాన్ని కాగితం మీద పెట్టి ఓ విధమైన సంతృప్తిని చెందుతూ వుంటారు. ఇదీ ఏమంత హర్షణీయం కాక పోవచ్చు గాని, కొంత వరకు మంచిదే!... మీలో కనీసం ఆ పాటి ధైర్యమన్నా లేక పోవడం... ప్చ్!... వెరీబాడ్!" ఉపన్యాస ధోరణిలో చెప్పుకు పోయింది సాహిత్య.

ఆమె ఉపయోగించిన స్వచ్ఛమైన భాషకూ, వాగ్ధోరణికీ అచ్చెరు వొందాడు విష్ణుమూర్తి. ఆమె తన పక్కింటి భూపతి మాష్టారు గారి అమ్మాయి. తను వ్రాసే ప్రతి కథనూ ముందుగా ఆమెకు చదివి వినిపించి, లేదా చదవమంటూ వ్రాత ప్రతిని ఆమె చేతికిచ్చి ఆమె అభిప్రాయాన్ని తెలుసుకోవడం ఆమెతో పరిచయమైనప్పటి నుంచీ అదో అలవాటైపోయింది విష్ణుమూర్తికి. వ్రాయటం పూర్తయితే చాలు — తాము వ్రాసింది ఎవరో ఒకరు చదివితే బావుణ్ణని ప్రతి రచయితకూ అనిపిస్తుంది. రచయితల సహజ ప్రవృత్తులతో అదోకటి! అందుబాటులో వున్నది కదా అని తన రచనలకు తొలి పాఠకురాలుగా ఆమెను ఎన్ను కున్నాడే తప్ప — ఆమె ఏదో గొప్ప విమర్శకురాలని గానీ, మహా తెలివైందని గానీ విష్ణుమూర్తి ఏనాడూ అనుకోలేదు. అతని అభిప్రాయానికి తగినట్టే ఆమె అతని రచనలను చదివినపుడు — 'బాగుంది' 'ఫర్వాలేదు' 'ఆ పాత్ర స్వభావం విస్పష్టంగా వుంది' 'ఈ పాత్ర లాంటి వాళ్ళు ఈ సమాజంలో వుండరేమో' లాంటి పొడిపొడి అభిప్రాయాలను వెల్లడించటమే తప్ప సుదీర్ఘ విమర్శకు గానీ, చర్చకు గాని ఎన్నడూ సిద్ధపడ లేదు. ఇదిగో ఇదే తొలిసారి ఆమె అంత డీప్‌గా మాట్లాడటం! విషయాలను విశ్లేషణా దృక్పథంతో చూడ గల నేర్పు, తన అభిప్రాయాలను సుస్పష్టంగా వెల్లడించ గల భాషా పరిజ్ఞానమూ ఆమె కున్నాయని విష్ణుమూర్తికి ఇప్పుడే తెలిసొచ్చింది. అయితే వడగళ్ళ వాన కురిసినట్టూ వడివడిగా చెప్పుకు పోవడం వల్ల ఆమె మాటలు అర్థమయ్యి అవ్వనట్టని పించాయే గాని ఆ మాటల్లో అంతర్గతంగా వున్న భావమేమిటో చప్పున స్ఫురించలేదు విష్ణుమూర్తికి.

"యు మీన్?" అన్నాడు వివరణను కోరుతూ, ఆమె కేసి చూటిగా చూస్తూ.

"ఏముంది? — అసహజంగా వుందంటూ ముగింపును మార్చి వేయడం మీలోని పిరికితనానికి నిదర్శనముంటున్నాను! సరళ... సరళే కదూ? — రక్షణ భక్షకులచేత — అదేలేండి సోకాల్డ్ రక్షణభటుల చేత సామూహికంగా మానభంగం చేయబడి వార్తల్లో వనితగా మారి, పైకి అయ్యో అంటూ సానుభూతి కురిపించినా సమాజం లోని ప్రతి ఒక్కరి చేతా వేలెత్తి చూపబడుతూ — ఆ పరిస్థితుల్లో దుర్భరమైన మానసిక అశాంతినీ, అలజడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పూనుకుంటే... ఆమెను ప్రేమించిన వ్యక్తి ఎనలేని త్యాగ నిరతితో ఆమెనా ప్రయత్నం నుండి వారించి, తన భార్యగా స్వీకరించటం — మీకు అసహజంగా అనిపించింది! అవును అసహజమే! — మగవారిలో అలాంటి త్యాగధనులు కాగడా పెట్టి గాలించినా కోటికి ఒక్కరైనా కనిపించరు గాబట్టి! కానీ... అలాంటి త్యాగ నిరతి మగవారిలో వుండటం అభిలషణీయమా — కాదా? అని ప్రశ్నించుకుంటే ఔనన్న సమాధానమే వస్తుంది. అవునా? మరలాంటపు డు మీకా ముగింపు ఎందుకు నచ్చలేదు?

'శీలం' విషయంలో మన సమాజం మొదట్నుంచీ స్త్రీ కొక న్యాయమూ పురుషుడికొక న్యాయమూ అని వివక్షత చూపుతూనే వస్తుంది. తార్కికంగా యోచిస్తే ఇది అన్యాయం కాదా? ఘోరం కాదా?... మాసిపోతే డ్రెస్ ఛేంజ్ చేసినట్లు తడవకొక స్త్రీని, మారుస్తూ సెంచరీ

**సాహిత్యకు పట్టుమని పద్దెనిమిదేళ్ళయినా వుంటాయో వుండవో! ఫైనల్ బియ్యే చదువుతోంది. ఎంత అందంగా అయితే వుంటుందో అంత అమాయికంగానూ కనిపించే సాహిత్యలో ఇన్ని ఆలోచనలు దాగి వున్నాయా....?**



కొట్టామనో, సెంచరీని సమీపిస్తున్నామనో బోర విరుచుకుని మరీ గర్వంగా చెప్పగల మగరాయుళ్ళు మన సమాజంలో కోకొల్లలు! శ్రీరామ చంద్రుణ్ణే ఆదర్శంగా తీసుకున్న ఏ కొద్ది మందో — వాళ్ళూ పెళ్ళాం పిల్లల్తో సుఖంగా వుంటున్నారు; నేనింతకు ముందు చెప్పిన లాంటి వాళ్ళూ పెళ్ళాం పిల్లల్తో సుఖంగా వుంటున్నారు. మగవాడి విషయంలో సుఖజీవనానికి ఏ విధంగానూ ప్రతి బంధకం కాజాలని ఈ సోకాల్డ్ శీలం ఆడదాని విషయంలో జీవితాన్నే తల్లక్రిందులు చేసేయడం — నిజంగా చాలా చాలా అన్యాయం! ఈ అన్యాయాన్ని ప్రతి ఘటించడం స్త్రీ చేతుల్లో ఎంత మాత్రంలేదు. పురుషుల ఆలోచనా దృక్పథంలో మార్పువచ్చినపుడు మాత్రమే అది సాధ్యమౌ తుంది. మార్పకుండా వున్నట్లైతే మీ కథ పురుషుల్లో అలాంటి మార్పును తేలేక పోయినా; కనీసం అలాంటి ఆలోచన్నైనా వారిలో రేకెత్తించి వుండేది!... సరళ ప్రియుని స్థానంలో నిజంగా మీరే గనక వున్నట్లయితే — మీరింత సాహసానికి ఒడిగట్టలేరు — ఆమె జీవితాన్ని చక్కదిద్దాలన్న తాపత్రయం మీలో వున్నాసరే. ఎందుకుంటె — మీరూ ఈ సమాజంలోని ఓ మనిషి గనక. అయితే సరళ ప్రియుకు మీ ఊహల్లో ఉద్భవించిన ఓ మహానుభావుడు. మున్ముందుకైనా మన సమాజం మీద పరుచుకోగల కొత్త వెన్నెలను చెరిపి వేయడం — ముమ్మాటికీ మీ అంతరాల్లో చోటు చేసుకున్న పిరికి తనానికి నిదర్శనమే అనిపించుకుంటుంది. అఫ్‌కోర్స్... ఆ ముగింపును మార్చివేసినా... మీ సహజ రచనా చమత్కారంతో మీరు దిద్దే మెరుగుల వల్ల మీ కథ ప్రచురించ బడను వచ్చు, దాన్ని చదివి నలుగురూ మెచ్చుకోనూ వచ్చు, ఎద్దు చచ్చినా వాత బాగా కుదిరందని మీరు మురిసి పోనూ వచ్చు. కానీ... వాత పెట్టటం వాతను చూసి మురిసిపోవడానిక్కాదు — ఎద్దును బ్రతికించటానికే అని మీరు ముందుగానే గ్రహించటం మంచిది. ... మీ కథ తాలూకు కొత్త ముగింపు ఏమిటో నాకు అనవసరం. పాటించడం పాటించక పోవడం మీ ఇష్టమే గాని; నన్నడిగితే మాత్రం ఈ కథను ఇదివరకటిలా ముగంచడమే మంచిది..." విష్ణుమూర్తి సూటి చూపుల్నే ప్రక్కన ఎదుర్కొంటూనే తను చెప్పదల్చుకున్నది చెప్పి ముగించింది సాహిత్య.

విష్ణుమూర్తేమీ మాట్లాడలేక పోయాడు.

సాహిత్యకు పట్టుమని పద్దెనిదేళ్ళయినా వుంటాయో వుండవో! ఫైనల్ బియ్యే చదువుతూంది. ఎంత అందంగా అయితే వుంటుందో అంత అమాయకంగానూ కనిపించే సాహిత్యలో ఇన్ని ఆలోచనలు దాగివున్నాయా అని విష్ణుమూర్తికి ఒకటే ఆశ్చర్యంగా వుంది!

"ఏమిటేదో ఆలోచిస్తున్నారు?" కొద్ది నిముషాల క్రితం విష్ణుమూర్తి అడిగిన ప్రశ్ననే ఇప్పుడు సాహిత్య అడిగింది.

"నిన్ను గురించే"

"నన్ను గురించా? — మీ కథను గురించా?"

"కాదు — నిన్ను గురించే"

"మనమిపుడు చర్చిస్తున్నది మీ కథను గురించి; నాగురించి నేను వెళ్ళిపోయాక తీరుబాటుగా ఆలోచించ వచ్చు గానీ... ముందు మీ కథను గురించి ఆలోచించండి."

"నా కథ గురించి ఇంక ఆలోచించాల్సిందేమీ లేదు.

నువ్వు చెప్పినట్టు మునుపటి ముగింపునే వుంచేస్తాను''

''దట్స్‌గుడ్! అయితే మీరు నా వాదనతో ఏకీభవించారన్నమాట!''

''ఎక్సాక్ట్లీ. ఒక్క కథ విషయంలోనే కాదు; ఇకపై నే రాయబోయే ప్రతి కథా నీ అభిప్రాయంతో ఏకీభవించినాకనే ప్రచురణ కోసం పంపటం జరుగుతుంది.''

ఆశ్చర్యపోతూ చూసింది సాహిత్య.

''అవును సాహిత్యా! ఇక నుండి నా సొంత బుర్రతో కాక కొంత వరకు నీ బుర్రను కూడా కలుపుకుని రాయాలను కుంటున్నాను. నువ్వంగీకరించినట్లయితే నీతో కలిసి జంట రచన చేయాలను కుంటున్నాను.''

''పిచ్చి!'' నవ్వింది సాహిత్య.

''పిచ్చేమిటి పిచ్చి? ఎవరికి పిచ్చి?''

''మీకే! సారీ... లేకపోతే ఏమిటి చెప్పండి? రచయితగా మీకెంతో అనుభవముంది. పేరు ప్రఖ్యాతులూ వున్నాయి. తెలిసో తెలీకో డాంబికంగా ఏవో నాలుగు ముక్కలు వాగి నంత మాత్రానా నన్ను మీతో జంట రచనకు ఆహ్వానించడమే విటి? — పిచ్చి గాకపోతే?'' మళ్ళీ నవ్వింది.

''స్టాపిట్!'' విష్ణుమూర్తే అన్నాడు మళ్ళీ, ''చూడు సాహిత్యా! రచనా ప్రక్రియ అనేది పదునైన ఆలోచనల చేత పరిమళింపబడే పువ్వు లాంటిది. అంతేగాని అనుభవంచేత పదునెక్కేది కాదు! ఆలోచనలే రచనకు ఊపిరి! ఎంత అనుభవమున్నా ఆలోచనల్లో వాడీ వేడీ కరువైనపుడు పేలవమయిన రచనలే ఉద్భవిస్తాయి తప్ప.... ఏ రచయితా మంచి సాహిత్యాన్ని సృష్టించలేడు.''

అంటే మీ ఉద్దేశ్యం? — మీ ఆలోచనల్లో లోపించిన వాడీ వేడీ నా ఆలోచనల్లో వున్నాయనా? ఏమో; నేను మాత్రం మీతో ఏకీభవించ లేను.''

''ఏంచకు ఫర్వాలేదు; కానీ నాతో జంట రచనకు మాత్రం అంగీకరించు. నామాటల్లోని వాస్తవ మేమిటోముందుముందుకు నీకే అర్థమౌతుంది''

విష్ణుమూర్తి ఎంతగానో నచ్చజెప్పిన మీదట, ఎట్టకేలకు ''సరే'' నంది సాహిత్య.

అలా ప్రారంభమైంది వారి జంట రచన.

* * * *

గమనం:

అనతి కాలంలోనే—

సాహిత్య, విష్ణుమూర్తిల సమిష్టి కృషితో వూపిరి పోసుకున్న అనేక రచనలు — 'సాహిత్య & విష్ణుమూర్తి' రచనలుగా అనేక తెలుగు వార మాస పత్రికల్లో పుంఖాను పుంఖాలుగా వెలువడ సాగినయే.

ఆదర్శవంతమైన రచనలు చేసే మంచి జంటగా వారికి తెలుగునాట గుర్తింపు లభించింది.

పత్రికల వాళ్ళు, పాఠకులు అందజేస్తున్న సహకార ప్రోత్సాహాలతో — ఇనుబడించిన ఉత్సాహంతో సాహితీ రంగంలో వాళ్ళు ముందుకు పోసాగారు.

* * *

వికారం:

''ఏమిటి మాష్టారూ, ఇలా వచ్చారు?!'' ఎన్నడూ లేంది తన రూంకి వచ్చిన భూపతి మాష్టార్ని చూసి ఆశ్చర్య పోయాడు విష్ణుమూర్తి.

''నీతో కొంచెం మాట్లాడాలి బాబు!'' భుజం మీది కండువాతో ముఖం అద్దుకుంటూ లోనికి ప్రవేశించి, విష్ణుమూర్తి కెదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు భూపతి మాష్టారు.

ఆశ్చర్యం లోంచి తేరుకోవడానికి ప్రయత్నిస్తూ ''చెప్పండి'' అన్నాడు విష్ణుమూర్తి.

కుడి చేత్తో నుదురు రుద్దుకుంటూ ఒకింత సేపు వౌనంగా వుండిపోయాడు భూపతి మాష్టారు. ఆ నుదురు రుద్దుకోవడం, అప్పుడాయన ముఖంలో స్పష్టంగా అగుపిస్తున్న కలవరపాటు, ఆకాశం నిండా మబ్బులు పట్టి చల్లగా వున్న వాతావరణంలో ఆయన ముఖం నిండా స్వేద బిందువులు అలుముకు పోయి వుండటం — వీటన్నిట్నీ బట్టి చూస్తే — ఆయన ఏదో చెప్పాలని వచ్చి ఎందుకో సంశయిస్తున్నా డని పించింది విష్ణుమూర్తికి.


''చెప్పండి మాష్టారూ!'' రెట్టించాడు.

సుదీర్ఘంగా ఓ నిటూర్పు విడిచి గొంతు విప్పాడు భూపతి మాష్టారు: ''చెబుతాను బాబూ; చెప్పాలనే కదా వచ్చాను?... చెబుతాను. అయితే ముందుగా నువ్వు నాకో మాటివ్వాలి! — నేనిప్పుడు చెప్పబోయేది విని నువ్వు నన్ను దురాశాపరుడిగా భావించ కూడదు; పరిస్థితిని సానుభూతితో అర్థం చేసుకోవడాని ప్రయత్నించా లి...'' ఏమంటావ్ అన్నట్టుగా చూశాడు విష్ణుమూర్తి కేసి.

''తప్పకుండా మాష్టారూ!'' అభయమిచ్చాడు విష్ణుమూర్తి. దాంతో తన సంకోచానికి స్వస్తి చెప్పేశాడు భూపతి మాష్టారు!

భూపతి మాష్టారు చెప్పింది విని నెత్తిమీద చలిపిడుగు పడినట్లుగా బిర్ర బిగుసుకు పోయాడు విష్ణుమూర్తి. ''ఏమిటి మాష్టారూ, ఏమిటి మీరంటున్నది?!'' ప్రయత్నపూర్వకంగా ప్రశ్నించ గలిగాడు.

''నిజమే బాబూ; మొన్న నా స్నేహితుడు రఘునాథం ఆ మాటన్నపుడు — ముందుగా ఆగ్రహించినా, తర్వాత నా ఖళ్ళు తెరుచుకున్నాయి. గహస్యంగా వాకబు చేశాను. అతనొక్కడే కాదు — చాలా మంది మీ ఇద్దర్నీ గురించి అలాగే అనుకుంటున్నారు. కలిసి కథలు రాస్తున్నారంటే ఇద్దరి మధ్యా ఏదో వుండే వుంటుందనీ, బహుశా




**మేఘవర్షిణి**

**''ఎప్పుడూ రేడియోలో వాతావరణ వివరాలు మాత్రమే వింటూరేం!'' అడిగింది సంగీత విద్వాంసుడు సింగినాధం భార్య శ్రీలత.**

**''వర్షం వచ్చే సూచన ఎప్పుడో తెలుసు కుందామని. ఆ టైమ్‌లో మేఘవర్షిణి రాగం ఆలపిస్తే నారాగంతోనే వర్షం వచ్చిందని చెప్పుకో వచ్చు. అప్పుడు మహా విద్వాంసుడన్న కీర్తి దక్కుతుంది'' అన్నాడుసింగినాధం.**

**—ఎస్. సుబ్బారాయుడు**
**(తలమంచి పట్నం)**

దిక్కు



ప్రేమించు కుంటున్నారేమో ననీ, పెళ్ళి చేసుకుంటారేమోననీ — ఇలా అనేక రకాలుగా మిమ్మల్ని గురించి వ్యాఖ్యానాలు చేస్తున్నట్టు తెలిసింది. ఏదో సాహిత్యం మీద మక్కువ కొద్దీ కథలురస్తున్నారులే, అంత మాత్రాన వచ్చే నష్టమేముందిలే అన్న ఉద్దేశంతో నేను మిమ్మల్ని గురించి పట్టించుకోలేదు. లోకం ఇలాంటి అభాండాలు వేస్తుందని తెరో వుంటే నీతో కలిసి కథలు రాయకుండా మొదట్లోనే సాహిత్యను వారించి వుండే వాణ్ణి!... ఏం లాభం? — పడాల్సిన ఆ మచ్చేదో పడ్డాక గాని వాస్తవం తెలిసి రాలేదు.

చూడు బాబూ! నేను బీదవాణ్ణి. నీకంటే తక్కువ కులం వాణ్ణి. ఏ విధంగా చూసినా నిన్ను అల్లుడిగా కోరదగ్గ అర్హత నాకు లేదు. కానీ... లోకాని కి వేయి నాలుకలు బాబూ: అపవాదంటూ జనించాలే గాని లోకం వూరుకోదు. వేయి నాలుకల్తోనూ వేయి దిక్కులకు వ్యాపింప చేస్తుంది దాన్ని. ఒక బీదవాడి కూతురికి సాధారణ పరిస్థితుల్లోనే వివాహం కావటం కష్టం! అలాంటిది... ఇంత అపవాదు మీద పడ్డాక... ఇంక సాహిత్యకు వివాఉం అవడం అసాద్యమే! దాని బ్రతుకు బండబారి పోకుండా వుండాలంటే — పరిష్కారం నీ ఒక్కడి చేతిలోనే వుంది బాబూ; సాహిత్యను నీవు పెళ్ళాడితే తప్ప..."

"ఆపండి!" బిగ్గరగా అరిచాడు విష్ణుమూర్తి.

ఆర్ద్రనయనాలతో అతని కేసే చూస్తూ చెప్పకు పోతున్న భూపతి మాష్టారు అదిరి పడ్డాడు! "బాబూ!" అన్నాడు అయోమయంగా.

మాష్టారూ, మీరు ఒంటి మీద స్పృహవుండే మాట్లాడుతున్నారా — లేక మతిపోయి మాట్లాడూతున్నారా? ... నక్కెక్కడ? — నాగలోకమెక్కడ? కాని కులంలో పుట్టి కాణ్ణీకి టికాణాలేని మీరెక్కడ? నేను మీ సాహిత్యను పెళ్ళి చేసుకోవడమా?!!..

ఎవరైనా వింటే నవ్విపోగలు — వూరుకోండి! ఈ సారంటే అన్నారు గాని ఇంకెప్పుడూ ఇలాంటి వికారపు మాటలు మాట్లాడకండి!"

"షటాప్"

ఈ సారి విష్ణుమూర్తి అదిరి పడ్డాడు. అయితే అతన్ని అదరగొట్టిది భూపతి మాష్టారు కాదు; సాహిత్య! ఎంత సేపట్నుంచి వారి సంభాషణ వింటున్నతో, ఎప్పుడా గది లోనికి ప్రవేశించిందో గాని.... నిప్పులు గక్కుతున్న కళ్ళతో చూస్తుంది విష్ణుమూర్తి కేసి.

* * * *

వమనం:

"సాహిత్యా! నువ్వు.... నువ్వు.... " ఏదవ అనబోయి తడబడిపోయాడు విష్ణుమూర్తి.

"నేను నేనే — సాహిత్యని . కాని కులంలో పుట్టి కాణికి ఠికాణా లేని ఓ బీదవాడి కూతుర్ని. ఆదరాశలతో నిండిన ఖథల్ని పాఠకుల మీద గుప్పించే 'విష్ణుమూర్తి సాహిత్య'లలో రెండో భాగాన్ని!"

"సాహిత్యా"

"షటప్! మీ నోటి వెంబడి నా పేరు ఉచ్చరింప బడటం కూడా సహించలేను నేను. మిష్టర్ విష్ణుమూర్తి! మానాన్నగారి అభ్యర్థన మీకు వికారపు మాటల్లా అనిపించిందా? అవున్లే... మనసు నిండా కుళ్ళునూ, బుర్ర నిండా వికారపు భావాలను నింపుకున్న మీలాంటి వారికి అలానే అనిపిస్తుంది మరి!... మీరింత వికారపు భావాలు గలవారని నేను ఊహామాత్రంగా నైనా అనుకోలేదు. అందుకే మిమ్మల్ని మీ సాహిత్యాన్నీ ఇన్నాళ్ళూ గుడ్డిగా అభిమానించాను. మీతో కలిసి జంట రచన చేశాను!

చూడండి విష్ణుమూర్తిగారూ! శ్రీరంగనీతులు చెబుతూ దొమ్మరి గుడిశెల్లో దూరే వాళ్ళంటే నాకు పరమ అసహ్యం! మీతో కల్సి రచనలో పాలుపంచుకున్నందుకే నా మీద నాకు అసహ్యం వేస్తోంది.



సరిగమప

"ఏమండీ? ఫ్లాస్కులో కాఫీ వుంది. తాగండి" అంది లలిత.

"సరి..." అన్నాడు విద్వాన్ రావు.

"మీరిప్పుడు బయటి కెక్కడికీ వెళ్ళడం లెదుగా..." మళ్ళీ అంది లలిత.

"గా...మ..."

"పక్కింటి పిన్నిగారితో కాస్త మాట్లాడి వస్తాను."

"పద..."

—ఎస్.ఎస్.గ్రాబియల్ (నంద్యాల)

తలచుకుంటెటుంటే వాంతొచ్చేలా గనిపిస్తోంది. అల్లాంటిది... మీతో కలసి ఏకంగా జీవితాన్నే పంచుకోవడమా? హు... ఇంపాసిబుల్! ఒకవేళ మీరేలాకో అంగీకరించినా నేను మాత్రం అందుకంగీకరించ లేను. అంగీకరించబోను. పదనాన్న, పోదాం..." అంటూ గిరుక్కున వెను దిరిగి చరచరా అక్కడి నించి వెళ్ళి పోయింది సాహిత్య.

కూతురి రాక, పోక — తుఫానొచ్చి వెలిసి నట్టనిపించింది భూపతి మాష్టారికి. అంత వరకు కొయ్యబారి పోయి వున్నాడేమో, తేరుకోవడానికి అతని క్కాస్త ఎక్కువ టైమే కావల్సి వచ్చింది. " వస్తాను బాబూ!" అంటూ లేచి నించున్నాడు తేరుకున్నాక.

* * * *

ముగింపు:

విష్ణుమూర్తి సాహిత్యల జంటలకు ఫుల్‌స్టాప్ పడింది.

ఆ తర్వాత — విష్ణుమూర్తి లోని రచయిత మరుగున పడిపోవడానికీ, సాహిత్య లోని మహారచయిత్రి అత్యున్నత శిఖరాల నధిరోహించడానికీ అట్టే కాలం పట్టలేదు.

ప్రముఖ రచయిత్రి సాహిత్యతో కలిసి ఒకపుడు తాను జంట రచన చేశానని గర్వంగా చెప్పకోవడానికి విష్ణుమూర్తి ఇప్పుడేమాత్రం సిగ్గుపడటం లేదు!

*

ఎలా ?

